వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025

# వైద్యుల నిర్లక్ష్యంతో బిడ్డ మృతి



మదనపల్లి క్రైమ్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ప్రైవేట్ ఆస్పత్రిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 12 రోజుల బిడ్డ మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి మదనపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. తమ బిడ్డ మృతికి వైద్య నిర్లక్ష్యమే కారణం అంటూ బాధితులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. ఆసుపత్రిలో చేర్పించిన సమయం నుంచి బిడ్డ పరిస్థితి బాగుందంటూ చెప్పిన వైద్యులు బుధవారం తమ వద్ద రు.40000 బిల్లు కట్టించుకుని బిడ్డ మృతి చెందాలని చెప్పటం పై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులపై తమకు అనుమానం ఉందని పోలీసులు చెప్పడంతో బాయతుల ఫిర్యాదు మనకు ఒకటవ పట్టణ సిఐ ఎలిసావల్లి కేసు నమోదు చేశారు. మదనపల్లి రూరల్ మండలం వేంపల్లి దళితవాడకు చెందిన వెంకటేష్ భార్య స్వాతి గత నెల 30వ తేదీ బొమ్మను చెరువు పిహెచ్సిలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన బిడ్డ బరువు తక్కువగా ఉండడంతో మదనపల్లి పట్టణం అమ్మినేని వీధిలోని హాస్పిటలకు తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి ఇన్కేటర్లో పెట్టాలని పూజించడంతో తల్లిదండ్రులు అంగీకరించారు. బిడ్డకు చికిత్స రైతులు పెద్ద ఆరోగ్యంగా ఉండాలంటే తమను నమ్మించారన్నారు. అకస్మాత్తుగా బిడ్డ చనిపోయిందని చెప్పటం అనుమానంగా ఉందని బాధితులు ఆరోపించారు. కేసు నమోదు చేసిన పోలీసులు జిల్లా ఆసుపత్రి మార్చురీలో శవ పరీక్షలు చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. రిపోర్ట్ ఆధారంగా కేసును మార్పు చేస్తామని సీఐ తెలిపారు.

# రైతులకు యూరియా సరఫరా చేయండి

దువ్వూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని ఎరువుల దుకాణాల్లోనూ అలాగే రైతు సేవా కేంద్రాల్లో యూరియా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత 4రోజులుగా కాంప్లెక్స్, డీఏపీ ఎరువులు లభిస్తున్నా యూరియా లభించడం లేదు. రైతు సేవా కేంద్రాల్లో కూడ యూరియా లేకపోవడంతో రైతులు ఇతర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. రైతుల అవసరాల నిమిత్తం వెంటనే మండలానికి యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విశయంపై వ్యవసాయ శాఖ అధికారి అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం దువ్వూరు మండలంలో యూరియా కొరత ఉందని ఇటీవల సాగు చేసిన కొర్ర, సొద్ద, నూగు పంటలకు యూరియా అవసరం ఉన్నందున జిల్లా అధికారులకు తెలియజేశామని రెండు రోజుల్లో మండలంలోని రైతు సేవా కేంద్రాలకు యూరియా వస్తుందని పేర్కొన్నారు.

వార్త ప్రభావం

# అక్రమ కట్టడాలపై కలెక్టర్ కొరడా

### అవినీతి అధికారుల్లో దడ పుట్టించిన జిల్లా కలెక్టర్







అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యాలు

పీలేరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

పట్టణంలోని పలు గ్రామాలలో పీలేరు, ఎర్రగుంట్ల పల్లి, గూడరేవుపల్లి, తలపుల పంచాయతీల్లో ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలతో పాటు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న అక్రమ దారులపై, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కొరడా ఝుళిపించారు. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు పీలేరు పట్టణ శివారు ప్రాంతాల్లో విలువైన ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారని, గతంలో రెవెన్యూ అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు చేయడం, కార్యాలయాల్లో రికార్డులు తారుమారు అయ్యాయని కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో స్వయానా అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ పీలేరులో అక్రమ కట్టడాలు కూల్చివేశారు. బాధితులు అడ్డుపడటంతో ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం సబబు కాదని భూమికి సంబంధించిన పత్రాలు ఏదైనా ఉంటే చూపించాలని లేదంటే ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. కొంతమంది కొన్ని పట్టాలు చూపించడంతో హౌసింగ్ సాంక్షన్‌లో లేని పట్టాలు చెల్లుబాటు కావని ఆయన బాధితులతో అన్నారు. పీలేరు పట్టణంలోని నాగిరెడ్డి కాలనీలో సర్వే నంబర్ 72/2లో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న స్థలాలు, ఎర్రగుంట్ల పల్లి పంచాయతీ సర్వేనెంబర్ 741లో అక్రమంగా నిర్మించిన అంగళ్ళు, గూడరేవుపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 761 2 లో రెండు ఎకరాలు, 785లో 98 సెంట్లు 98 సాంబశివారెడ్డి ఆక్రమించుకున్న భూమిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించాలని ఆదేశించారు. 7742లో మూడు ఎకరాలు, గోవర్ధన్ రెడ్డి పేరుతో రెండు ఎకరాలు ఉన్న భూమిని ప్రభుత్వానికి స్వాధీనం చేసుకోవాలని సూ సూచించారు. పట్టణంలోని కోటపల్లిలో సర్వే నంబర్ 564లో అక్రమంగా నిర్మించిన భవంతుని కూడా కలెక్టర్ స్వయంగా కూల్చివేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తలుపుల పంచాయతీలో 15 ఎకరాలు, స్వాధీనం చేసుకుని, అక్రమ కట్టడాలు కూల్చివేసినట్లు తెలిపారు. ఎక్కడైతే ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టారో అందరికీ నోటీసులు పంపించాలని తహసీల్దారుకు కలెక్టర్ శ్రీధర్ ఆదేశించారు. అలాగే ప్రభుత్వ భూముల్లో సర్వేనెంబర్ తో కలిగిన సూచికలు ఏర్పాటు చేయాలని రెవిన్యూ సిబ్బందిని సూచించారు. ఇంటి స్థలాలకు అర్హులైన వారు ఉంటే ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని వారికి మూడు సెంట్లు చొప్పున ప్రభుత్వ భూమి ఇస్తామని, అనవసరంగా ప్రభుత్వ భూముల్లో జోక్యం చేసుకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

**అవినీతి అధికారుల్లో దడ పుట్టించిన జిల్లా కలెక్టర్:**

పీలేరు లోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు భూములపై పేదలకు ఆశలు చూపి అవినీతికి పాల్పడితే కఠినంగా శిక్షలు పడతాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. దాంతో పీలేరు పట్టణ పరిసర ప్రాంతాల్లో భూ ఆక్రమణ దారుల్లో గుబులు మొదలైంది. అంతేకాకుండా అవినీతి అధికారులు కూడా భయం పుట్టించారు. భవిష్యత్తులో ప్రభుత్వ భూములపై కలెక్టర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని అధికారుల్లో గుబులు మొదలైంది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఆర్డీవో శ్రీనివాస్, తహశీల్దార్ భీమేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ రెడ్డెప్ప రెడ్డి, సర్వేర్ కిరణ్మయి, వీఆర్వోలు హేమంత్ నాయక్, సిద్దయ్య, కదిరప్ప రెవిన్యూ సిబ్బంది, బాధితులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు... ప్రధాన రహదారి ప్రక్కనే ప్రభుత్వ భూమి కబ్జా

### తప్పుడు పత్రాలతో ఆక్రమణలు షాపింగ్ కాంప్లెక్స్... ఎన్టీఆర్ కాలనీలో విచ్చలవిడిగా ప్రభుత్వ భూమి కబ్జా






రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

కంచే చేను మేస్తే ఏమవుతుంది. ప్రభుత్వ ఆస్థులను కాపాడాల్సిన అధికారులే అవినీతికి దాసోహం అవుతున్నారు. కొందరు అవినీతి అధికారుల పాపం ప్రజలకు శాపంగా మారుతోంది. విలువైన ప్రభుత్వ భూములు అక్రమార్కుల పాలవుతున్నాయి. జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ మొన్న అన్నమాచార్య యూనివర్సిటీలో చెరువు తట్టు భూమిలో ఆక్రమణలు తొలగించడం, గురువారం పీలేరు మండలం తలపుల గ్రామానికి సమీపంలో ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న ఉలవల గంగమ్మ ఆలయానికి సమీపంలో పెద్దఎత్తున ప్రభుత్వ భూమిని ఆక్రమించి కట్టడాలు నిర్మించారు. దీనిపై జిల్లా కలెక్టర్ కొరఢా ఝులిపించారు. స్వయంగా కలెక్టర్ వెళ్లి ఆక్రమణలను తొలగించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కూచివారి పల్లె వాసులు ప్రధాన రహదారి ప్రక్కనే విలువైన కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని ఆక్రమించినా గతంలో రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని 'వార్త' దృష్టికి తీసుకువచ్చారు. వివరాలలోకి వెళితే...

రాజంపేట మండలం కూచివారి పల్లె గ్రామ పొలంలో సర్వే నెంబర్(పాతది) 594 సబ్ డివిజన్ తర్వాత కొత్తగా 1584గా మారింది. ఈ సర్వే నెంబర్‌లో ఎన్టీఆర్ కాలనీ నిర్మాణం జరిగింది. ఎన్టీఆర్ కాలనీ ప్రక్కనే రెండు ఎకరాల పైబడి ప్రభుత్వ స్థలంలో విచ్చలవిడిగా ఆక్రమణలు వెళిశాయి. ఎన్నికల సమయంలో గుట్టుచప్పుడు కాకుండా వత్తలూరు ప్రధాన రహదారి ప్రక్కనే ఓ షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. వెనుక ఉన్న సుమారు 45సెంట్ల భూమిని కూడ సమీప గ్రామానికి చెందిన వ్యక్తులు ఆక్రమించారు. అందుకు అప్పట్లో కొందరు రెవెన్యూ అధికారులు పెద్దఎత్తున ముడుపులు తీసుకొని సహకరించారు. ఓ రెవెన్యూ అధికారి అయితే ఏకంగా ఒరిజినల్ సర్వే నెంబర్ కాకుండా పక్కనే ఉన్న మిట్టమీద పల్లె పొలం సర్వే నెంబర్ వేసి అక్రమ నిర్మాణాలను సక్రమం అనేటట్లు చేశారు. అయితే స్థానికులు ఫిర్యాదు చేయడంతో విద్యుత్ శాఖ అధికారులు కనెక్షన్ ఇచ్చేందుకు కూడ వెనుకంజ వేశారు. తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ కోసం కూడ వెళ్లినట్లు సమాచారం. గతంలో పనిచేసిన వీఆర్వో, ఆర్ఐ ఓ ముఖ్య రెవెన్యూ అధికారి కూడ ఈ అవినీతి అక్రమాలకు సహకారం ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే కూచివారి పల్లె గ్రామ పంచాయతీలో ముఖ్యమైన ప్రభుత్వ భవణాలు ఏమైనా నిర్మించాలంటే అనువైన స్థలం ఇది. ఒకవైపు వత్తలూరు రోడ్డు మరోవైపు కుమ్మివారి పల్లె రోడ్డుకు ప్రక్కనే ఎల్ ఆకారంలో ఈ స్థలం ఉంది. అక్రమ నిర్మాణాలు వైసీపీ హయాంలో బహిరంగంగా జరిగాయి. నేతల ఒత్తిడితో ఇష్టారాజ్యంగా 5సెంట్లు, 10సెంట్లు, 20సెంట్ల చొప్పున ఆక్రమించి చుట్టూ సిమెంట్ దిమ్మెలతో అక్రమార్కులు రక్షణ కల్పించుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక లబ్దిదారుడికి ఒకటిన్నర సెంట్ స్థలం ఇవ్వడమే నిబంధన. అలాంటి 5, 10, 20సెంట్లు ఎలా వచ్చాయో రెవెన్యూ అధికారులకు తెలియంది కాదు. కరెన్సీ కట్టలు చేతులు మారడంతో నేతల ఒత్తిడి రావడంతో అక్రమాలకు జై కొట్టారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని అక్రమార్కులకు దక్కేలా చేశారు. ప్రభుత్వ భూముల జోలికి వస్తే ఖబడ్దార్ అంటున్న ప్రస్తుత జిల్లా శ్రీధర్ చామకూరి ఒత్తలూరు రోడ్డులో కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# పాడి పరిశ్రమకు ప్రోత్సహం



ఒంటిమిట్ట పిబ్రవరి 13 ప్రబాతవార్త:

తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామలలో పాడి పరిశ్రమను ప్రోత్సహించేలా ప్రభుత్వం చేపట్టిన గోకులం షెడ్లు పశువుల సంరక్షణకు ఎంతో ప్రయెజనకరంగా ఉందని తద్వారా పశుపోషకుల్లో ఆనందం నింపిందని తెలుగుదేశం పార్టీ అన్నమయ్యజిల్లా ఆద్యక్షుడు చమర్తి జగన్‌మెహన్‌రాజు తెలిపరు. గురువారం మండలంలోని చిన్న కొత్తపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ యువనాయకులు కట్టాసుబ్బరాయుడునాయకులు పలుకూరి బాస్కర్, కట్టా వెంకటరమణ ల ఆద్వర్యంలో నిర్వహించిన మినీ గోకులం ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ 2018 లోనే టిడిపి ప్రభుత్వం గ్రామాలలో పాడి రైతుల శ్రేయస్సును గుర్తించి గోకులం షెడ్డునిర్మాణలకు చర్యలుచేపట్టిందని ఆనంతరం ఆదికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వంగోకుల షెడ్లునిర్మిణం పట్ట నిర్లక్ష్యంవహించిదని పశు పోషకుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిదని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆదికారంలోకి రావడంతో గోకులం షెడ్లునిర్మాణాలకు చర్యలె చేపట్టిందనిగ్రామాలలో పశుపోషన గొర్రెలు, మేకలు పెంపకానికి పాడి పరిశ్రమకు ఎంతగానో దోహదపడేలా మెరుగైన వసతితో మినీ గోకుల పేరిట షెడ్ల నిర్మాణాలకుశ్రీకారంచుట్టామ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీడైరక్టర్ కొమరావెంకటసరసయ్య, మాజీ ఎంపిటిసి ఓబినేని సుబ్బమ్మ, హరినాద్‌రెడ్డి, శివారెడ్డి, నాయకులు లక్ష్మినారాయణ, చలమయ్యమాదవ్, మామిళ్ళ ఈశ్వరయ్య, బాలమునెయ్య, న్యాయవాది రామదాసు, న్యాయవాది ఆదినారాయణ, మామిళ్ళ శ్రీహరి, పలుకూరి దత్రాత్రేయులు, డాక్టర్ శివకుమార్, బొడిచర్ల శ్రీనివాసులు, శరత్‌రెడ్డి తదితరులు పాల్గోన్నరు.

### జాతీయ రహదారి నిర్మాణాల

# అడ్డంకులపై ప్రత్యేక దృష్టి సారించండి

### డివిజన్ స్థాయి సమావేశంలో అధికారులకు సూచించిన కలెక్టర్

బద్వేలు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

బద్వేలు డివిజన్ పరిధిలో బెంగుళూరు విజయవాడ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఉన్న అడ్డంకులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వీటిని త్వరితగతిన పూర్తి చేసి రహదారికి ఉన్న అడ్డంకులు తొలగించి భారీ వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సూచించారు. గురువారం బద్వేలు రెవెన్యూ డివిజన్ పర్యటనలో భాగంగా కలెక్టర్ బద్వేలుఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ స్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలాల తహసీల్దార్లు, ఎన్.హెచ్. అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వివిధ ప్యాకేజీల్లో ఆయా మండలాల్లో పెండింగ్ లో ఉన్న భూసేకరణ, అవార్డుల పంపిణీ, కోర్టులో పెండింగ్ పనులు తదితర అంశాలపై దిష్టి సరించాలన్నారు. సమావేశంలో ప్రధానంగా పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఎన్. హెచ్. నిర్మాణ పనులను, అందుకు సంబంధించి రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన బాధితులకు త్వరితగతిన పరిహారం పంపిణీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంతరం డివిజన్ పరిధిలో పెండింగ్ లోవున్న భూ సమస్యలపై సమీక్షించాకన్నారు. బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలోని మొత్తం తొమ్మిది మండలంలో ఇప్పటి వరకు జరిగిన రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 3778 ఫిర్యాదులు అందగా, అందులో 1131 ఫిర్యాదులకు పరిష్కారాలను చూపడం జరిగిందన్నారు. రీ సర్వే గ్రామ సభల్లో కూడా ఇప్పటికీ చాలా ఫిర్యాధులకు పరిష్కారాలలో జాప్యం చూపడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక ప్రతి ఉదయం 9 గంటలకే ఫీల్డు విజిట్ వెళ్లాలని, సంబందిత రికార్డులను తమ వెంట తీసుకెళ్లి టార్గెట్ నిర్దేశించుకుని త్వరితగతిన పిటిషన్లను పరిష్కరించాలని. తహశీల్దార్లను ఆదేశించారు. అనంతరం రెవెన్యు డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో రెవెన్యూ సిబ్బంది వివరాలు, వారు నిర్వర్తించే విధుల వివరాలను, క్షేత్ర స్థాయిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ సమస్యలపై అధికారులు ప్రత్యేక అన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్ర మోహన్, డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దిగుబడి లేని క్రాసింగ్ జొన్న

### లబోదిబోమంటున్న రైతులు

దువ్వూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



రబీ సీజన్‌లో రైతులకు కొన్ని విత్తన కంపెనీలు క్రాసింగ్ జొన్న పంటను సాగు చేస్తే క్వింటాల్‌కు 6వేల రూపాయలు ఇస్తామని చెప్పి రైతులతో సుమారు 2వేల ఎకరాల్లో క్రాసింగ్ జొన్న పంటను సాగు చేశారు. ఈ క్రాసింగ్ జొన్న పంటను వివిధ రకాల కంపెనీలు తమ ఆర్గనైజర్‌లచే రైతులను మభ్యపెడుతూ నష్టపోతే మా కంపెనీ తరపున నష్టపరిహారం కూడ చెల్లిస్తామంటూ రైతులకు ఎరచూపి విత్తనాలు ఇచ్చి పంట సాగు చేయించారు. అయితే పంట వేసే సమయంలో ఇక్కడ కంపెనీల నుండి రైతులకు సంబంధించిన ఎటువంటి ఒప్పందాలు ఇవ్వకుండా పంటలు సాగు చేశారు. రైతులు డబ్బులు వస్తాయని ఆశపడి క్రాసింగ్ పంటను సుమారు 2వేల ఎకరాల్లో సాగు చేశారు. మండలంలో మూడిళ్ల పల్లె, రాంసాయి నగర్, నీలాపురం, కానగూడూరు, జిల్లెల్ల గ్రామాల్లో ఈ పంటను ఎక్కువ సాగు చేశారు. మండల వ్యవసాయ శాఖ కూడ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాల్లో రైతులు క్రాసింగ్ జొన్న పంటను సాగు చేసేటప్పుడు ఒప్పందం చేసుకోవాలని సలహా కూడ ఇచ్చారు. అలాగే రైతులను వ్యవసాయ శాఖ వారు హెచ్చరించినప్పటికి ఆర్గనైజర్‌లు కానీ, ఇటు రైతులు కానీ వారి మాట వినలేదు. ఎకరాకు 15క్వింటాళ్లు దిగుబడి వచ్చే జఇప్పుడు కేవలం ఎకరాకు 4క్వింటాళ్లు మాత్రమే వస్తున్నాయి. దిగుబడి లేకపోవడంతో జొన్న రైతులు ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. విత్తన కంపెనీలు వ్యవసాయ శాఖ వారికి ఇప్పటి వరకు ఎంత మంది రైతులు క్రాసింగ్ జొన్న పంట వేశారో అనే సమాచారం కూడ వ్యవసాయ శాఖకు ఇవ్వలేదు. ఇప్పటికైన విత్తన కంపెనీలు, ఆర్గనైజర్‌లు చేస్తున్న మోసాలను అటు ప్రభుత్వం, ఇటు ప్రజాప్రతినిధులు గుర్తించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఎకరాకు దిగుబడి రాకపోతే 60వేలు రైతులకు నష్ట పరిహారం ఇస్తామని రైతులకు ఆశ చూపి క్రాసింగ్ జొన్న పంటను సాగు చేయించారు. అయితే దిగుబడి రాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. హైబ్రిడ్ కంపెనీల ఆగడాలను ప్రభుత్వం, వ్యవసాయ శాఖ కలిసి ఆరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. క్రాసింగ్ జొన్న పంట వల్ల నష్టపోయిన రైతులకు విత్తన కంపెనీలచే నష్ట పరిరిహారం చెల్లించాలని పలు రైతుల సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. హైబ్రిడ్ జొన్న పంట సాగు చేసిన రైతులు ప్రతి ఏడాది విత్తన కంపెనీల చేతులలో నష్టపోతూనే వున్నారు. వారి చెప్పే మాటలు రైతులు విని తమకు ఎక్కువ లాభం వస్తుందనే ఆశతో సాగు చేసి చివరికి ప్రకృతి వైపరిత్యమో, లేక విత్తనాల లోపమో తెలియదు కాని రైతులు నష్టపోతూనే ఉన్నారు. హైబ్రిడ్ కంపెనీల చేతిలో రైతులు నష్టపోకుండా ఉండాలంటే వ్యవసాయ శాఖ కఠినతరమైన నిబంధణలు విధించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

### కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ సుందరేషన్

# అవినీతిపై విచారణకు ఆదేశం

### విచారణకు పిలిచి ఫిర్యాదు దారులను వెనక్కు పంపిన డీఆర్

### జిల్లా రిజిస్ట్రార్‌పై ఐజీ, డీఐజీలకు బాధితుల ఫిర్యాదు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసి అవినీతి అక్రమాలకు పాల్పడిన సబ్ రిజిస్ట్రార్ సుందరేషన్ పై రెగ్యులర్ విచారణకు రాష్ట్ర స్టాంప్స్ అండ్ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఐజీ ఉత్తర్వుల మేరకు రాయచోటి జిల్లా రిజిస్ట్రార్‌ను విచారణ అధికారిగా నియమించారు. ఈ మేరకు ఇంచార్జ్ జిల్లా రిజిస్ట్రార్‌గా నియమితులైన శ్రీనివాసులు విచారణకు హాజరు కావాలని సబ్ రిజిస్ట్రార్ సుందరేషన్, ముగ్గురు బాధితులకు గత నెల 30న నోటీసులు జారీ చేశారు. ఇదిలా ఉండగా కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన సమయంలో అవినీతి అక్రమాలకు పాల్పడటంతో జే.సుందరేషన్‌ను 4.9.2024న సస్పెన్షన్ చేసిన విశయం తెలిసిందే. సస్పెన్షన్ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జే.సుందరేషన్‌తో పాటు కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండేళ్ల పాటు పనిచేసిన కే.శ్యామలాదేవిలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ వీరిద్దరూ పాల్పడిన అవినీతి అక్రమాలను సీరియస్‌గా పరిగణించి 277 జీఓను జారీ చేశారు. ఈ మేరకు ఈ జీఓ ప్రకారం వారు పాల్పడిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు ఈ నెల 11, 12న విచారణకు హాజరు కావాలని సబ్ రిజిస్ట్రార్ సుందరేషన్‌తో పాటు ఎల్.లక్ష్మి నారాయణ, కే.శ్రీనివాసుల రెడ్డి, పి.దేవ సహాయం మరి కొందరికి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 11న సుంరదేషన్‌ను జిల్లా రిజిస్ట్రార్ విచారించారు. అయితే ఫిర్యాదు దారులను విచారణకు హాజరైన పిలవలేదని తెలిసింది. అలాగే 12వ తేదిన కూడ విచారణకు పిలిచిన వారు వెళ్లారు. రెండవ రోజు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో లేకపోవడంతో వెనుతిరిగారు. రెండు రోజుల పాటు విచారణకు నోటీసులు జారీ చేసి పిలిచి జిల్లా రిజిస్ట్రార్ విచారణకు రమ్మనకుండా మిన్నకుండటంపై అనుమానాలు వ్యక్తం చేశారు. జిల్లా రిజిస్ట్రార్ వ్యవహార శైలిపై డీఐజీ ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. 11వ తేదిన సస్పెన్షన్‌కు గురైన సుందరేషన్ విచారణకు హాజరై కార్యాలయ సిబ్బందికి విందు ఏర్పాటుచేశారని ఆరోపించారు. దీనిపై ఐజీ కార్యాలయానికి కూడ రాత పూర్వకంగా ఫిర్యాదు పంపారు. సుందరేషన్ 2023లో 12692/2023, 12693, 2024లో 3362, 3364, 3367, 3371, 3374 డాక్యుమెంట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ యాక్ట్ నిబంధనలు ఉల్లఘించడమే కాకుండా రాష్ట్ర స్టాంప్స్ అండ్ ఐజీ జారీ చేసిన మార్గదర్శక సూత్రాల ప్రకారం ఆర్వోఆర్, అడంగల్ ఇతర ఆధారాలను పరిగణలోకి తీసుకోకుండా రిజిస్ట్రేషన్ చేయడంతోనే సస్పెన్షన్‌కు గురయ్యారు. అందుకే ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి క్రమశిక్షణ చర్యలకు ప్రత్యేక జీఓ జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా రిజిస్ట్రార్ విచారణ తంతు చూస్తే సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విచారణకు నోటీసులు ఇచ్చి బాధితులతో మాట్లాడకుండా పంపకపోవడంతో ఆరోపణలకు బలం చేకూరుతున్నాయి. దీనిపై అన్నమయ్య జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసులు వివరణ కోరేందుకు చరవాణి ద్వారా ప్రయత్నించినా ఆయన స్పందించలేదు. ఈ విశయంపై డీఐజీ ఎలా స్పందిస్తారోనని బాధితులు పేర్కొన్నారు. డీఐజీ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు.

# పేదలకు ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములు




**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ప్రతి పేదవాడికి రెండు ఎకరాల భూమి వెంటనే ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాజంపేట నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ ప్రస్తుత పాలకులు ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇంటి స్థలాలు ఏమాత్రం సరిపోవని అన్నారు. అవి కూడా ఊర్లకు దూరంగా ఆమోదయోగ్యం కాని స్థలాలు ఇచ్చారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒకటిన్నర సెంటుకు బదులు మూడు సెంట్లు గ్రామాలలో పట్టణాలలో రెండు సెంట్లు ప్రతి పేదవాడికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఇస్తామని హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలకు కావస్తున్న ఇంతవరకు అతి గతి లేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పేదలకు ఇంటి స్థలాలు ప్రభుత్వ భూములను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల కేటాయించాలని కోరారు ప్రభుత్వ భూములను వందల ఎకరాలు దోచుకున్నటువంటి వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంకు సంబంధించిన భూములను వందల ఎకరాలు రాత్రికి రాత్రే దొంగ ఆన్లైన్లో చేసుకుని రియల్ ఎస్టేట్ చేస్తున్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ వైఖోం నైధియా దేవిలకు ఇంటి స్థలాల వ్యవసాయ భూముల దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవరా, పట్టణ కార్యదర్శి ఈ సికిందర్, నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర, సిపిఐ నాయకులు నాగేశ్వరరావు, రమణ, పరమయ్యగారి సుబ్రహ్మణ్యం, కాసిం, మహమ్మద్ హుస్సేన్, నరసింహ, పెంచలయ్య, మహిళలు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా కాశినాయన ఆరాధన ఉత్సవాలు

- స్వామి వారిని దర్శించుకున్న అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి - బండలాగుడు పోటీలను ప్రారంభించిన కుప్పాల





**సిద్దవటం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

మండలంలోని శివునిపల్లె గ్రామ సమీపాన వెలసిన సద్గురు కాశిరెడ్డి నాయన స్వామి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా గురువారం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం 3 గంటలకు వృషభ రాజముల బండలాగుడు పోటీలను ఏపీ రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య ప్రారంభించారు. పోటీలో గెలుపొందిన విజేతకు ప్రథమ బహుమతిని జనసేన ఉమ్మడి కడప జిల్లా నాయకులు అతికారి కృష్ణ రూ.50 వేలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్సవాలకు సహకరించిన మండల ప్రజలకు దాతలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, మాజీ జడ్పీటీసీ సభ్యులు చలమయ్య యాదవ్, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, గాలి సుబ్బయ్య, ఎద్దుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థపరులు మాత్రమే వైకాపాను వీడారు



**పులివెందుల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

స్వార్థపరులు మాత్రమే వైకాపాను వీడారని, స్వార్థ రాజకీయాలు చేయడం తెదేపా నాయకులకు తగదని పులివెందుల మున్సిపల్ కౌన్సిలర్లు అన్నారు. పులివెందులలో గురువారం వారు విలేకర్లతో మాట్లాడారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఇద్దరు వైకాపా కౌన్సిలర్లు కేవలం తమ స్వార్థం కోసమే పార్టీని వీడారని, పులివెందులలో టిడిపి నాయకుల నీచ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయన్నారు. టిడిపి నాయకులు కేవలం తమ రాజకీయం ఉనికి కోసం డబ్బులతో, ఇతర ప్రలోభాలకు గురిచేసి వైసీపీ కౌన్సిలర్లను సంతలో పశువుల మాదిరి కొనడం జరిగిందని వారు తెలిపారు. వైయస్సార్ కుటుంబం తమపై ఎంతో నమ్మకం ఉంచి తమకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్లుగా అవకాశం ఇచ్చారని, పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిలు తమ పట్ల ఎంత గౌరవంగా పార్టీలో స్థానం ఇచ్చి మా వార్డులలోని ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారన్నారు. పులివెందుల పట్టణంలో గాని అలాగే వార్డులలో గాని ఏమైనా సమస్యలు ఉంటే వైఎస్ మనోహర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డిల దృష్టికి తీసుకువెళితే ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చేశారని వారు అన్నారు. పార్టీలో కార్యకర్తలుగా ఉన్న తమకు కౌన్సిలర్లుగా చేసి ప్రజలకు సేవ చేసే భాగ్యం వైయస్ కుటుంబం కల్పించిందని తెలిపారు. అలాంటి వైయస్ కుటుంబాన్ని ఇద్దరు వ్యక్తులు మోసం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము అన్నారు. అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు లొంగిపోవడం సిగ్గుచేటు. పార్టీ వీడిన కౌన్సిలర్లకు పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ కౌన్సిలర్లు అన్ని రకాలుగా లబ్ధి పొందారని, ఇప్పుడు కేవలం డబ్బుకి ఆశపడి కన్న తల్లి లాంటి పార్టీని వదిలి వెళ్లడం నీచమైన చర్య. అధికార పార్టీ నాయకులు పులివెందులలో ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో శ్రద్ధ పెట్టాలని చెప్పారు. వారి పార్టీ అధికారంలో ఉంది కాబట్టి పులివెందులకు ఏదైనా నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తే ప్రజలు హర్షిస్తారని, అలాకాకుండా వారు అనైతికంగా సంపాదించిన డబ్బులతో ఇలా కౌన్సిలర్లను కొనుగోలు చేయడం పట్ల ప్రజలు అసహ్యించుకుంటున్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని ప్రలోభాలకూ కు గురిచేసిన తామంతా చివరి వరకు వైయస్ కుటుంబం వెంటే నడుస్తాం అని చెప్పారు.

# డిజిటల్ లావాదేవీల అవగాహన పెంపొందించుకోవాలి




**ఖాజీపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

డిజిటల్ లావాదేవీల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకొని అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని కెనరా బ్యాంక్ ఎఫ్ఎల్ సీసీ వీరప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం నాడు రావులపల్లిలో ఆర్థిక నేరాలపై పొదుపు సంఘాల మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో ఆర్థిక నేరాలు ఎక్కువ అవుతున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. సైబర్ నేరాలు జరిగిన తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు తక్షణ ఫిర్యాదు చేయాలని, అలాగే స్థానిక సైబర క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. గ్రామ సచివాలయ ఉద్యోగి యమ్.శ్రీనివాసులు మాట్లాడుతూ అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీలను వ్యక్తిగత సమాచారం షేర్ చేయరాదని, డిజిటల్ అరెస్ట్, వాట్సాప్ లింకులు, చిన్న పిల్లలు గేమ్‌లాడుట, ఇటువంటి అన్ని విశయాలపైన జాగ్రత్తగా ఉండి సైబర్ నేరాలు అరికట్టాలని సూచించారు. బి.ప్రసాద్ సీఎఫ్ఏ మాట్లాడుతూ ఆర్థిక నేరాల పట్ల సైబర్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగినప్పుడే వీటిని అరికట్టగలమని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాలు, ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా కానీ తెలియ చేయకూడదని అటువంటిది ఏదైనా మీ దృష్టికి వచ్చినప్పుడు 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. డిజిటల్ లావాదేవీలు, ఏటీఎంలు, ఏటీఎం పైన ఉన్నటువంటి నెంబర్లు, ఓటీపీ నెంబర్లు, పిన్ నెంబర్లు, ఫోన్‌ల ద్వారా ఇతరులకు తెలియజేయరాదని అన్నారు. అలాగే మన డబ్బు సైబర్ మోసాల ద్వారా పోయిన వెంటనే 48గంటల లోపల ఫిర్యాదు చేసిన ఎడల తిరిగి వచ్చే అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ నివారణపై తమ సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటుచేస్తున్నామని, ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కళాజాత బృందం కెవస్ రూరల్ మీడియా ప్రతినిధులు చక్కగా కళాజాత ద్వారా మహిళా సంఘాలను ఉపాధి హామీ కూలీలను గ్రామ ప్రజలకు సైబర్ క్రైమ్స్‌పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలి : సీపీఐ




**పెనగలూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:**

మండలం లోని పేదలందరికీ నివాస స్థలాల కోసం మూడు సెంట్లు స్థలం కేటాయించి ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ మండల సిపిఐ కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ అన్నారు. గురువారం సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పేద ప్రజలకు మూడు సెంట్లు ఇంటి స్థలాల కోసం కేటాయించాలని తెలిపారు ప్రభుత్వాలు మారుతున్న బ్రతుకులు మార్పు రాలేదని ఆయన దుయ్యపట్టారు. మండల పరిధిలో చాలామంది పేదలు ఇంటి స్థలాలు లేక ఇంటినిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు అని అన్నారు ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నిజమైన లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు. ఒక కుటుంబానికి రెండు ఎకరాల బంజర భూమి. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు గ్రామాలకు దగ్గరగా అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలురూపాయలు కంకర ,సిమెంట్ ,ఇనుము వస్తువులను ఉచితంగా అందిం చాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేశారు. అనంతరం వారు తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు శంకరయ్య ఏ ఐ టి యు సి మండల అధ్యక్షులు వై చలపతి, ప్రజలు తదితరులు హాజరయ్యారు.

## రాజంపేట అర్బన్ సిఐ బదిలీ

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవా ర్త**

రాజంపేట అర్బన్ సిఐ ఎల్లంరాజు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆరోగ్య సంబంధిత సమస్యలతో కడప జిల్లాకు సీఐ బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. ఈ మేరకు ఎల్లంరాజును విఆర్‌కు పంపారు. రాజంపేట అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా నంద్యాల సీఐ రాజాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. త్వరలో ఆయన బాధ్యత వహిస్తారని సమాచారం.

## శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ఫస్ట్ సోర్స్ కంపెనీలో క్యాంపస్ డ్రైవ్



**రైల్వేకోడూరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ఫస్ట్ సోర్స్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో క్యాంప్స్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును సమృద్ధిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. గురువారం ఈ క్యాంపస్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించి ఈ కార్యక్రమానికి 80 మంది విద్యార్థులు హాజరు అవ్వగా వారిలో 25 మంది విద్యార్థులు చక్కటి ప్రతిభను ప్రదర్శించి ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు సుదీర్ఘ ప్రయాణంలో విజయం సాధించాలంటే ఆత్మవిశ్వాసం కష్టపడే మనస్తత్వం అవసరమని విద్యార్థులు తమ కాలేజీలో చదివి ప్రతిభను వారు కనబరిచారని వారందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు ముత్యాల పెంచలయ్య పేర్కొన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారిని ఆశీర్వదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి శ్రీనివాసులు ప్లేస్మెంట్ అడపాల శివకుమార్, కంపెనీ అధికారులు శ్రీ అరుళ్, అనిల్ కుమార్ అలాగే మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్లేస్మెంట్ అధికారి వెంకటప్రసాద్ కళాశాల చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ మీద పడడంతో వ్యక్తికి గాయాలు

**బద్వేలు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి సిద్ధవటం రోడ్డు స్థానిక ఎన్జీవో కాలనీ మెయిన్ రోడ్డు ప్రధాన రహదారి విద్యుత్ స్తంభానికి కట్టిన ఫ్లెక్సీ కింద పడడంతో గురువారం పోకల మల్లేశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి గాయాలయ్యాయి. ఇలా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముున్ముందు ఇలాంటివి జరగకుండా మున్సిపల్ అధికారులు స్పందించి ఫ్లెక్సీలు తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## డ్వాక్రా సంఘాలు నిర్దిష్ట లక్ష్యాలు నిర్దేశించుకోవాలి



**వీరపునాయునిపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

డ్వాక్రా సంఘాలు నిర్దిష్ట లక్ష్యాలు నిర్దేశించుకోవాలని మాస్టర్ ట్రైనర్లు భాగ్యమమ, గంగాధర్, జయసుధలు అన్నారు. వీరపునాయునిపల్లి మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్‌లో గురువారం వీరపునాయునిపల్లి మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులకు, గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్ పాలన, మానవ వనరులపైన మొదటి రోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలలిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ లు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు గ్రామ సంఘాలు మండల మహిళా సమాఖ్య పేదరిక నిర్మూలనకు ఒక విజన్ మిషన్ నిర్దిష్టమైన లక్ష్యము, వ్యూహం ప్రణాళికలు నిర్దేశించుకుని కృషి చేయాలని తెలిపారు. కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్ ఉత్తమ సేవలు అందించి మంచి ఫలితాలు సాదించాలంటే పాలకవర్గ సభ్యులు, సంఘసభ్యులు, సిబ్బంది మూడు మూల స్థంభముల లాగా సమన్వయంతో పనిచేసే డ్వాక్రా సభ్యుల మెరుగైన జీవనోపాదుల ఏర్పాటుకు నిధుల సమీకరణ నిధుల మంజూరులో అత్యంత పారదర్శకంగా పనిచేసి ఆదాయ వనరులు పెంచుటకు మార్గాలు అన్వేషించాలని తెలిపారు. సిబ్బంది విధులు, బాధ్యతలు డ్వాక్రా లీడర్లు, పాలకవర్గ సభ్యుల విధులు, బాధ్యతలు, సభ్యుల విధులు, బాధ్యతలు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 34 గ్రామ సమాఖ్యల అధ్యక్షులు, గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ప్రసాద్, ఉత్తయ్య, రామ్మోహన్, మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ సౌమ్య కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరు ముద్దాయిలకు జైలు శిక్ష జరిమానా..

**సిద్దవటం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

సిద్దవటం పోలీసు స్టేషన్ పరిధిలో 2015లో జరిగిన హత్యాయత్నం కేసులో ఇద్దరు ముద్దాయిలకు 5 సంవత్సరాలు జైలు శిక్ష, ఒకరికి రూ.2500, మరొకరికి రూ.2వేలు జరిమానా విధిస్తూ బద్వేలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వై.జే.పద్మశ్రీ తీర్పు వెలువరించినట్లు ఇన్‌ఛార్జి ఎస్సై బి.శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన సిద్దవటం ఎగువపేటకు చెందిన చిద్దెల్ల సుజాతను 2015లో ముద్దాయిలు అయ్యవారయ్య, అతని భార్య పీరమ్మలు కలిసి తమ ఇంటి ముందు చెత్త మరియు నీల్లు పోశారని సుజాత మీదికి కత్తితో ఆమెను పొడిచి దాడి చేయడం జరిగిందన్నారు. సుజాత భర్త నాగరాజు ఫిర్యాదు మేరకు అప్పట్లో హత్య యత్నం కేసు నమోదైందన్నారు. గురువారం బద్వేలు జడ్జీ పద్మశ్రీ ముందుకు ఈ కేసు విచారణకు వచ్చిందన్నారు. వాదోపవాదాలు విన్న జడ్జీ సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరచగా కేసు నిరూపణ అవడంతో కేసులోని ముద్దాయిలను నేరస్తులుగా నేర నిరూపణ అయ్యిందన్నారు. ఒక్కొక్కరికి 5 సంవత్సరాలు జైలు, జరిమానా విధించడం జరిగింది. సాక్ష్యాధారాలతో నేరం రుజువు చేసి శిక్ష పడేలా కృషి చేసిన బద్వేలు ఏపీపీ రవిచంద్ర, పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించినట్లు ఆయన తెలిపారు.

## వృద్ధాప్యం రానివ్వని ఉల్లికాడలు

**వంటకు రుచిని అందించే ఉల్లికాడలు ఆరోగ్యాన్నీ పరిరక్షి స్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు సహా పలు పోషకాలు మెండుగా ఉండే వీటివల్ల కలిగే మరిన్ని ప్రయోజనా లను తెలుసుకుందాం.**

✦ రోజూ వంటల్లో ఈ కాడల ను ఉపయోగించడం మంచిది. వీటిలోని విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో వ్యాధినిరోదక శక్తిని పెంచి, సీజన్లలో వచ్చే నారోగ్యాలను దరికి చేరనివ్వవు. అలాగే వీటిలోని యాంటీ ఈ బాక్టీరియల్,యాంటీ వైరల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు గురికాకుండా పరిరక్షిస్తాయి. దగ్గు, జ్వరం ఉన్నప్పుడు ఈ కాడలతో చేసే సూప్ ఉపశమనాన్ని అందిస్తుంది.

✦ మెనోపాజ్ తర్వాత కాల్షియం లోపించడంతో ఎముకలు బలహీనపడతాయి. ఈ సమస్యను అధిగమించాలంటే తరచూ ఉల్లికాడలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలోని కాల్షియం, కె విటమిన్ ఎముకలను బలంగా ఉంచుతాయి. అలాగే వీటిలోని సి విటమిన్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించి హృద్రోగాలను దరి చేరనివ్వదు.

✦ ఉల్లికాడల్లోని పీచు జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్య ఉండదు. అధికబరువుకు దూరంగా ఉండొచ్చు. అలాగే వీటిలోని ఎ,సి,కె విటమిన్లు, కెరోటి నాయిడ్స్ కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతాయి.

## భూమి కలిగిన ప్రతి రైతు ఈ రైతు గుర్తింపు కార్డును పొందాలి

- మండల వ్యవసాయాధికారిని జీఆర్ మమతారెడ్డి



**కలికిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

కలికిరి మండలంలో గల భూమి గల ప్రతి రైతు 11 నెంబర్లతో కూడిన యూనిక్ కోడ్‌ను పొందాలని మీ యొక్క రైతు సేవా కేంద్రం పరిధిలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా పొందాలని మండల వ్యవసాయాధికారిని జీ ఆర్ మమతారెడ్డి తెలిపారు. మండల పరిధిలో మొత్తం రైతులు 8587 మంది భూమి కిలిగిన రైతులు ఉన్నారని ప్రస్తుతం 900 మంది రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మిగిలిన వారు కూడా తప్పనిసరి చేసుకోవాలన్నారు. ఈనెలాఖరు లోగా ఈ రైతు గుర్తింపు కార్డును పొందాలని తెలిపారు. తద్వారా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. లేనిపక్షంలో అర్హులు కారని పేర్కొన్నారు. రైతులు రిజిస్ట్రేషన్ కోసం ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కు లింక్ అయిన ఫోన్ నెంబరు వెంట తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రోసన్ ఆరా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి - ఒకరికి గాయాలు

**కలికిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

సంబేపల్లె మండలం బోయపల్లి రౌతు కుంట గ్రామానికి చెందిన బుజ్జమ్మ జీవనోపాధికి కువైట్ వెళ్లారు. ఆమెను బుధవారం అర్ధరాత్రి తమ బంధువులు పిలుచుకువచ్చేందుకు చెన్నై విమానాశ్రయానికి లక్ష్మణ్ అతని స్నేహితుడు అఫ్గాన్ రఫీక్‌కాన్ కారులో బయలు దేరారు. గురువారం తెల్లవారుజాము 6.30 గంటలకు పీలేరు-రాయచోటి ఎన్‌హెచ్-40 రోడ్డులో కలికిరి మండలం ఈతమానువడ్డీపల్లి వద్ద కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108 వాహనంలో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలో డ్రైవర్ అఫ్గాన్ రఫీక్‌ఖాన్ మృతి చెందగా బుజ్జమ్మ తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. రామలక్ష్మణ్ ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ రెడ్డిశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తోటలో షెడ్డు దగ్ధం



**తొండూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

తొండూరు మండలం తేల్లూరు గ్రామం లో గొందిపల్లె రమణారెడ్డి కుమారుడు గొందిపల్లె ప్రవీణ్ కుమార్ రెడ్డికి చెందిన బొప్పాయి తోటలో అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రవీణ్ కుమార్ రెడ్డి మూడు ఎకరాలలో బొప్పాయి చెట్లు సాగు చేస్తున్నారు. చెట్లకు నీరు అందించేందుకు తెచ్చిన డ్రిప్పు వైర్లు, రెండున్నర యించి, ,మూసి ఇంచి 30 పైపులు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందా లేదా ఆకతాయిలు నిప్పు పెట్టారా అన్న విషయం తెలియాల్సి ఉంది. మొత్తం పైపులు డ్రిప్పు వైరు ఖాళీ దగ్ధమైనవి. షెడ్ కూడా కాలిపోయింది.

## శంకరాపురం లో అగ్ని ప్రమాదం



**ప్రొద్దుటూరు రూరల్ : ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శంకరాపురం గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పూరి గుడిసెలు దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే శంకరాపురం గ్రామంలో నివాసముండే పుల్లయ్య యాదవ్, తొగట పాములేటి అనే వ్యక్తులకు చెందిన రెండు ఇండ్లు అగ్ని ప్రమాదంలో బుగ్గిపాలయ్యాయి. కూలి పనులు చేసుకుని జీవించే ఇరు కుటుంబాల వారు కుటుంబ సభ్యులందరూ ఇంటికి బీగాలు వేసి కూలి పనుల కోసం వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో హఠాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించి రెండు ఇల్లు పూర్తిగా అగ్నికి ఆపుతాయి. ఆ సమయంలో ఇండ్లలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. కూలి పనులు చేసి సంపాదించిన డబ్బులు 30000 రూపాయలు, 8 బియ్యం బస్తాలు, మగ్గం, ఇంటిలోని సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయి. మంటలు పక్క ఏనులకు వ్యాపించకుండా చుట్టుపక్కల ఇండ్ల వారు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేశారు. రెక్కాడితే గాని డొక్కాడని తమ బ్రతుకులు అగ్ని ప్రమాదం కారణంగా రోడ్డున పడ్డాయని, ప్రభుత్వం తమపై దయవుంచి ఆదుకోవాలని బాధితులు కోరారు.

## పోలీసు స్టేషన్‌కు ఎస్సైని నియమించండి

- జిల్లా ఎస్పీకి సిద్దవటం ప్రజల వినతి

**సిద్దవటం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

సిద్దవటం మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై చిరంజీవి గత ఏడాది డిసెంబరు 8న ఉన్నతాధికారుల ఆదేశాలతో అన్నమయ్య జిల్లా సైబర్ క్రైం డిపార్ట్‌మెంట్‌కు బదిలీపై వెళ్లారు. నాటి నుంచి నేటి వరకు ఒంటిమిట్ట మండల ఎస్సై శివప్రసాద్ సిద్దవటం పోలీసు స్టేషన్ ఇన్‌ఛార్జి ఎస్సైగా కొనసాగుతున్నారు. ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన చిరంజీవి 3 నెలలు కావస్తున్నా మండల ఎస్సైని నియమించకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలు, చోరీల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, హైవేలో ప్రమాదాలు, అక్రమ ఇసుక రవాణా, సీఎం చంద్రబాబునాయుడు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకు వచ్చినప్పుడు బందోబస్తు కార్యక్రమాల్లో ఇబ్బందికరంగా మారింది. ఫిబ్రవరి 27వ తేదీన 3 రోజుల పాటు జరిగే నిత్యపూజ స్వామి శివరాత్రి ఉత్సవాల్లో మండల ఎస్సై పోస్టు ఖాళీగా ఉండడంతో బందోబస్తు నియంత్రణకు కష్టతరమవుతుందని ఇప్పటికైనా ఎపోలీసు ఉన్నతాధికారులు జిల్లా ఎస్పీ చొరవ తీసుకొని సిద్దవటం మండల ఎస్సైని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబును ఈ విషయమై వివరణ కోరగా సిద్దవటం మండల ఎస్సైగా ప్రస్తుతానికి అధికారుల ఆదేశాలతో ఒంటిమిట్ట ఎస్సైని ఇన్‌ఛార్జిగా ఉంచామని ఉన్నతాదికారుల నుంచి తమకు ఎటువంటి సమాచారం లేదని ఆయన తెలిపారు.



## సిటిఎం జాతరలో అమ్మవారు ఊరేగింపు



అమ్మవారిని ఊరేగింపు చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
శ్రీ నలవీర గంగాభవాని జాతర సందర్భంగా గురువారం అమ్మవారిని ఘనంగా ఊరేగింపు చేశారు. ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా, సర్పంచ్‌లు ఆనంద పార్థసారథి, మహేష్, మాజీ సర్పంచ్ పార్లపట్ల సురేంద్రరెడ్డి, సభ్యులు పొగాకు వీరప్రతాప్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం రాత్రి తిరుణాల, శనివారం పగలు తిరుణాల సందర్భంగా అమ్మవారిని ఊరగింపు చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలోనే తొలి జాతరగా నిర్వహించే సిటిఎం గంగజాతర వైభవంగా జరగనున్నది. జాతర సందర్భంగా ఈనెల 16నుంచి సిటిఎంలో ఎద్దుల పరుష జరగనున్నది. జాతరలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ సిఐ కళా వెంకటరావు, భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## వ్యక్తిపై అంగళ్ళులో రియల్టర్లు దాడి

**కురబలకోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
కురబలకోట మండలంలో భూ వివాదం తలెత్తి మదనపల్లె అమ్మచెరువు మిట్టకు చెందిన నరసింహులుపై ఓ రియల్టర్ కర్రతో దాడిచేసి చితక బాదాడు. పోలీసుల కథనం మేరకు నరసింహులుకు అంగళ్ళు వద్ద కొంత భూమి ఉంది.



చికిత్సలుపొందుతున్న నరసింహులు

ఆ భూమిని అంగళ్ళుకు చెందిన ఓ రియల్టర్ ఇటీవనల కొన్నాడు. భూమి తీసుకొన్న వ్యక్తి డబ్బు ఇవ్వకుండా సతాయిస్తుండడంతో నరసింహులు వెళ్ళి బుధవారం రియల్టర్‌ను ప్రశ్నించాడు. దీంతో బైక్ లాక్కొని కర్రతో దాడి చేశాడు.

## ఫ్లైఓవర్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేపించండి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్



ఆర్ఓబి పనుల గురించి కలెక్టర్‌తో మాట్లాడుతున్న వెంకటేష్

**పీలేరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
పట్టణంలో జరుగుతున్న ఫ్లై ఓవర్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేపించాలని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ గారినీ గురువారం పీలేరు పర్యటనలో భాగంగా కలిసి కోరడం జరిగింది. ఈ సందర్భంగా టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ పీలేరు ఎల్ బి ఎస్ మిట్టపైన నుండి క్రాస్ రోడ్డు, చిత్తూరు రోడ్డు వరకు దుమ్ము ధూళితో అస్తవ్యస్తంగా తయారయింది. దీనికి తోడు వాహనాలు వెళుతున్నప్పుడు దుమ్ము, ధూళి విపరీతంగా వస్తుండడంతో రోడ్డు వెంట ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే వాహనాలు మరమ్మత్తులకు గురవుతున్నాయని వాహనదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలతో తేలిన రహదారితో ప్రజలు నానా రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు వెళుతున్నప్పుడు దుమ్ము లేపుతూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులకు, బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీలేరు రోడ్లు అధ్వానంగా ఉండటంతో వాహనాలు వెళుతున్నప్పుడు రాళ్లు వచ్చి పక్కన ఉన్న షాపుల మీద పడుతున్నాయని షాప్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము ధూళి కూడా షాపులలోకి ఇళ్లలోకి చేరుతుండడంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు. అంతేకాక ఈ రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ఇబ్బందులు తప్పడం లేదు. దుమ్ము, ధూళితో ప్రజలు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పీలేరు ప్రజల ఆరోగ్యం దుమ్ము ధూళితో వచ్చే రోగాలు శ్వాస కోశ , ఆస్మా రోగాల బారిన పడి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి అక్కడ ఉంది వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయించి వాహన రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరడం జరిగింది ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ పీలేరు తహసిల్దార్‌నీ ఆ పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించడం జరిగింది

## ఇద్దరు ఏఎన్ఎంలకు ప్రమోషన్

**బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
పీహెచ్సీలో ఇద్దరు ఏఎన్ఎంలకు ప్రమోషన్ వచ్చినట్లు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం పిహెచ్సి పరిధిలోని సోమిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం 1 లో మూడవ గ్రేడ్ ఏఎన్ఎంగా పని



చేయుచున్న వీరజ్యోత్స్నను, ఒకటవ ఏఎన్ఎంగా,అలాగే సోమిరెడ్డి పల్లె 3 సచివాలయంలో మూడవ గ్రేడ్ ఏఎన్ఎం గా పనిచేస్తున్న విజయలక్ష్మి ని ఒకటవ గ్రేడ్ గా M.P.H.A( F) ప్రమోషన్ కల్పిస్తూ ఇదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మల్లేపల్లి సబ్ సెంటర్ కు వీర జోష్ణను, డి.నేలటూరు సబ్ సెంటర్ కు ఇటుకల విజయలక్ష్మిని బదిలీ చేసి వర్క్ అలాట్మెంట్ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తాం

**బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు తన వంతు కృషి చేస్తానని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ,మల్లేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారి దర్శనానికి వచ్చే భక్తులు అలాగే చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు మా ఆరోగ్య కేంద్రంలో రోగులకు కోసం 24 గంటలు వైద్య సిబ్బంది వుంటారని వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని రోగి త్రీవతను బట్టి కడప రిమ్స్ పంపుతామని అన్నారు.అనంతరం అదనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన భవనాన్ని కేటాయించడంతో జరుగుతున్నపనులను పరిశీలించారు,అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు రకాల వైద్య సేవలను అందించేందుకు తాను కృషి చేస్తున్నామన గర్భిణీ స్త్రీలకు కానుపులను చేసేందుకు సిబ్బంది ద్వారా సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా, లెప్రెన్సీ, టీవీ వ్యాధికి సంబంధించిన పరీక్షలు చేయడం జరుగుతుందని ప్రజలు సేవలను వినియోగించుకునే విధంగా చూడాలన్నారు.



## జేఈఈ మెయిన్స్‌లో గౌతమ్ విధ్యార్థుల ప్రభంజనం

**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**
జేఈఈ మెయిన్ 2025 ఫలితాలలో గౌతమ్ హైస్కూల్ గౌతమ్ విద్యార్థులు చక్కని ఫలితాలు సాధించారని స్కూల్ కరెస్పాండెంట్ టి.సుధీర్ నాయుడు, డైరెక్టర్ టి.సి.యం. నాయుడు, ఉపాధ్యాయులు తెలిపారు. ఈ ఫలితాలలో 2022 23 బ్యాచ్ విద్యార్థులు కె.కిరణ్ సాయి తేజ్ 99.64; జి. మంజునాథ రెడ్డి 99.56; కె.కీర్తన 98.35; పి.మునిహాసిని 98.33; ఎ.శ్రీరామ చంద్రా రెడ్డి 97.13; మరియు పి.సాయి హర్ష 95.70 పర్సెంటైల్ సాధించి తమ ప్రతిభను కనబరిచారని వివరించారు. త్వరలో జరుగబోవు అడ్వాను పరీక్షల్లో మంచి ర్యాంకు సాదించి ఐఐటి సీట్లు సాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## వెట్టి చాకిరి మాని స్వతంత్రంగా బతకండి



వెట్టి చాకిరి చైతన్య పోస్టర్ను ఆవిష్కరిస్తున్న తహసిల్దార్

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ః**
మారుమూల గ్రామాలలోని గిరిజనులు, దళితులు వెట్టిచాకిరి మాని సమాజంలో తలెత్తుకునేలా స్వతంత్రంగా బతకాలని చిత్తూరు రోప్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్ ఎం ప్రభాకర్ పిలుపునిచ్చారు. బానిస కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం ఆరు జిల్లాలలో కళాజాత బృందం ద్వారా చైతన్య స్ఫూర్తి రగిలించడం జరుగుతుందన్నారు. గురువారం సాయంత్రం తంబళ్లపల్లె మండలం ఆర్ఎన్ తాండ, తంబళ్లపల్లె పంచాయితీ ఇట్నేనివారిపల్లె గిరిజన కాలనీలో రోప్స్ సంస్థ ఆధ్వర్యంలో కళామైత్రి కళాబృందం టీం లీడర్ వేమనారాయణ, బొజ్జప్ప, జగదీష్, నారాయణ, బి లక్ష్మి, వి అనురాధ లు వెట్టి చాకిరి, అక్రమ రవాణా పై పాటమాట సాంఘిక నాటిక ద్వారా ప్రజలకు అర్ధమయ్యే భాషలో కళాజాత తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె తాసిల్దార్ హరికుమార్ మాట్లాడుతూ తరతరాలుగా ఎస్సీ, ఎస్టీ గ్రామాలలోని ప్రజలు పెత్తందారుల వద్ద అమాయకత్వంతో మోసపోయి వారి వద్ద వంశపారంపర్యంగా వెట్టి చాకిరితో బానిస బతుకులతో నశించిపోయారన్నారు. నేడు ప్రజా ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీలకు భారత రాజ్యాంగ చట్ట ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి విద్య, ఉపాధి, సమానత్వ హక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించారని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా విద్యతో పాటు ఉపాధి పొంది సమాజంలో అందరితో సమానంగా స్వేచ్ఛ జీవితం గడిపే హక్కు ఉందని ఎక్కడైనా పెత్తందారులు మీ హక్కులను కాల రాస్తే చట్టాలు మీకు అండగా ఉంటాయని సూచించారు. ఈ విషయమై ఆయన బాండెడ్ లేబర్స్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు.

## తంబళ్లపల్లెలో ఢిల్లీ ప్రతినిధుల వాటర్షెడ్ యాత్ర



వాటర్షెడ్ సభ్యులకు సూచనలిస్తున్న పిఓ ఖాజా మొహిద్దిన్.

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ః**
తంబళ్లపల్లె మండలం లో ఈనెల 19,20 తేదీలలో కేంద్ర బృందం ఢిల్లీ నుండి 8 మంది ప్రతినిధులు వాటర్ షెడ్ పనుల అవగాహన యాత్ర జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాటర్ షెడ్ పిఓ ఖాజా మొహిద్దిన్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన గుండ్లపల్లి వాటర్ షెడ్ కమిటీ సభ్యులతో సమావేశమై ఢిల్లీ ప్రతినిధుల యాత్రలో వాటర్ షెడ్ల వినియోగం, నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు, నీటి సమృద్ధి అంశాలపై అవగాహన కల్పిస్తారని అదేవిధంగా నేటి తరం విద్యార్థులకు భవిష్యత్తులో భావితరాలకు నీటి విలువ, పర్యావరణం, మొక్కల పెంపకం, నీటివినియోగం పై వ్రాత పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేసి వాటర్ షెడ్ లను జాతికి అంకితం చేయనున్నట్లు చెప్పారు. కేంద్ర బృందం యాత్ర ఈనెల 18న మదనపల్లి నియోజకవర్గ నిమ్మనపల్లి, ముష్టూరు, 19న దుబ్బిగానిపల్లి, మధ్యాహ్నం తంబళ్లపల్లి మండలం రేణుమాకులపల్లి, 20న గుండ్లపల్లి, 21 వ తేదీన పెద్దమండెం మండలం కలిచర్లలో యాత్ర ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్షెడ్ చైర్మన్ పెద్ద శేఖర్ రెడ్డి, సభ్యులు కాలా నారాయణ, పెద్ద వీరభద్ర, జయపాల్ నాయుడు, మధుసూదన్, శివారెడ్డి, రామచంద్ర టిఏలు మేఘనాథ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఉచితంగ పదవతరగతి మెటీరియల్ పంపిణి



**సుండుపల్లి, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:**
జిల్ల పరిషత్ పాఠశాల గుంతరాచపల్లి నందు పదవ తరగతి చదివే విద్యార్థులకు యూటిఎఫ్ మండల అధ్యక్షుడు జి శంకర్ విద్యార్థులందరికీ ఉచితంగా పదవతరగతి మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ మెటీరియలను విద్యార్థులందరు బాగా చదువుకొని మంచి మార్కులు సంపాదించాలని కోరుకుంటున్నానని విద్యార్థులకు తెలియజేసాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఎస్పి రాష్ట్ర అధ్యక్షునిగా బందెల గౌతం కుమార్

**మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
రాష్ట్ర బహుజన సమాజ్‌పార్టీ(బిఎస్పీ) రాష్ట్ర అధ్యక్షునిగా బందెల గౌతం కుమార్‌ను నియామకం చేశారు. జాతీయ అధ్యక్షులు మాయావతి ఆయనను రాష్ట్ర అధ్యక్షులుగా చేస్తూ గురువారం ఈ మేరకు ఉత్వర్తులు జారీ చేసింది. తొలుత బందెల గౌతం కుమార్ 2019లో బిఎస్పి రాష్ట్ర కోశాధికారిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ఈ సందర్బంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బిజెపి బలోపేతానికి కృషిచేస్తానన్నారు.



## వృద్ధున్ని ఆదుకొన్న హెల్పింగ్‌మైండ్స్

**మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
మాటలు రాని వయోవృద్ధున్ని హెల్పింగ్‌మైండ్స్ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు అబూబక్కర్‌సిద్ధిక్ ఆదుకొన్న ఘటన గురువారం జరిగింది. పట్టణంలోని రెడ్డప్పనాయుడు కాలనీలో వయోవృద్ధునికి కాళ్ళు, చేతులు కట్టివేసి ఓ షెడ్డువద్ద దీనస్థితిలో ఉండగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఆయన తన అనుచరులతో వెళ్లి వృద్ధున్ని చేరదీసి ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చి మానవత్వాన్ని చాటుకొన్నారు. ప్రస్తుతం ఆయనకు ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. మాటలు రాని వృద్ధున్ని తాళ్ళతో ఎందుకు బందించారంటూ ఆ ప్రాంత ప్రజలు చర్చించుకొంటున్నారు. ఏది ఏమైనా హెల్పింగ్‌మైండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థవారు వృద్ధున్ని ఆదుకొని ఆదరించడం పట్ల అబూబక్కర్ సిద్ధిక్‌ను పలువురు అభినందిస్తున్నారు.



వృద్ధున్ని చేరదీస్తున్న దృశ్యం

## కార్పొరేషన్ రుణాల గడువు 15 వరకు పెంపు

**గాలివీడు, ఫిబ్రవరి 13(ప్రభాతవార్త):**
బీసీ, ఈడబ్ల్యుఎస్, ఈబీసీ మరియు కాపు అనగా(కాపు, బలిజ, తెలగ మరియు ఒంటరి) కులములకు చెందిన కార్పొరేషన్ రుణాల గడువు ఈ నెల 15వ తేదీ వరకు పెంచినట్లు ఎంపీడీఓ జవహర్‌బాబు తెలిపారు. ఈ నెల 12వ తేదీతో గడువు ముగియడంతో లబ్దిదారుల విన్నపం మేరకు ఆ గడువును 15 వరకు పెంచినట్లు తెలిపారు. అర్హులైన లబ్దిదారులు 15వ తేదీలోపు ఏపీ ఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్‌నందు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## ఎస్ఐని కలిసిన టిడిపి యువనాయకుడు

**రామసముద్రం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
మండలం ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న రవికుమార్‌ను గురువారం మాలేనత్తం గ్రామ పంచాయతీకి చెందిన టిడిపి యువనాయకుడు రూపేష్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని శాలువాతో సత్కరించి, పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు రాజకీయ నాయకులు సహకరించాలని ఎస్సై కోరారు.



## బాధ్యతగా డ్రైవర్లు వాహనాలు నడపాలి



**ములకలచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
వాహనాలు డ్రైవర్లు బాధ్యతగా వాహనాలు నడిపి ప్రమాదాలు బారిన పడకుండా ఉండాలని ములకలచెరువు ఎస్ఐ నరసింహుడు సూచించారు. బుధవారం రాత్రి ములకలచెరువు టమోటా మార్కెట్లో డ్రైవర్లకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములకలచెరువులో వాహనదారులు రోడ్డు దాటే ముందు ఇరు వైపులా చూసి రోడ్డు దాటాలని, ద్విచక్ర వాహనాలలో ప్రయాణించే వారు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రికార్డ్స్ ఉంచుకోవాలని, కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్, తప్పకుండా పెట్టుకోవాలని, ఆటో డ్రైవర్లు ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, సౌండ్ బాక్సులు పెట్టుకొని వాహనాలు నడపకూడదని, మద్యం సేవించి వాహనం నడిపిన, మైనర్లు వాహనాలు నడిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరసింహుడు తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రమాదంలో నివారణకు సహకరించి రహదారి సూచనలు మేరకు వాహనాలు నడపాలన్నారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకే ధరలు



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
సినిమా థియేటర్ టికెట్లు, క్యాంటీన్ లలో ప్రభుత్వ నిబంధన మేరకే ధరలు అమలు చేయాలని తహసీల్దార్ గంగయ్య తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చాంబర్ నందు పట్టణంలోని సినిమా హాళ్ల యాజమనులతో ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు సమావేశం నిర్వహించారు. కొత్త సినిమాలు విడుదల అయిన సమయంలో టిక్కెట్లు అమ్మే విషయములో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సినిమా హాల్ క్యాంటీన్ నందు విక్రయించే వస్తువులు ప్రభుత్వం వారు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని వివరించారు. ఈ విషయముల పై ఏవైనా ఫిర్యాదులు వస్తే నిబంధనల మేరకు సినీ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పలు ప్రాంతాలు పర్యవేక్షించిన కమిషనర్



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
పురపాలక సంఘం పరిధిలో గురువారం ఉదయం పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ వి మల్లికార్జున పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. స్థానిక నాగేంద్ర నగర్ లోని వరలక్ష్మి అపార్ట్మెంట్ మరియు నాగేంద్ర నగర్ మరియు మిట్టమడి మెయిన్ రోడ్డు, రామేశ్వరం మోరీలు ఏరియాల యందు పర్యటించి ఇంటింటి చెత్త సేకరణ ను పరిశీలించారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ వసూలు మరియు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలలో హోమ్ కంపోస్టింగ్ ఎలా చేయాలి మరియు హోమ్ కంపోస్టింగ్ యొక్క ఆవశ్యకత గురించి మరియు బల్క్ వేస్ట్ జనరేటర్ ఉంటే వారికి ఆన్ సైట్ కంపోస్టింగ్ పై అవగాహన కల్పిస్తూ దాని ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలని వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీస్ కు ఆదేశించారు. ఈకార్యక్రమంలో శానిటర్ ఇన్స్పెక్టర్ ఏం గోవిందరెడ్డి మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీస్ పాల్గొన్నారు.

## ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు చేయాలి



**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
అలిపిరి సమీపంలో టీటీడీకి విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న ముంతాజ్ హోటల్, అనుమతులను రద్దు చేయాలని విశ్వ హిందూ ప్రభుత్వాన్ని పరిషత్ కోరింది. గురువారం స్థానిక శివాలయం సర్కిల్ గుండా తహసీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున విశ్వహిందూ పరిషత్, బిజెపి, శివశక్తి, వివిధ సంఘాల వారు ర్యాలీగా చేరుకుని కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ గంగయ్యకు వినతిపత్రం సమర్పించారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ తిరుమల సమీపంలో ముంతాజ్ హోటల్ కు అనుమతులు ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. దీనిపై చాలాసార్లు విజ్ఞప్తి చేశా కూడా ప్రభుత్వం ఏమి తెలియనట్టు వివరిస్తుందని వ్యవహరిస్తుందని వవారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముంతాజ్ హోటల్ అనుమతులు వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చేతిరాల నాగార్జున రావు, మరల మల్లికార్జునరావు, బిజెపి పట్టణ అధ్యక్షులు నరేంద్రరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, పుల్లారెడ్డి, విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షుడు నాగముణి రెడ్డి, మార్కండేయ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన ఎస్సీల భూమిని కాపాడాలని వేడుకోలు



బాధితులు జిల్లా కలెక్టర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

**పీలేరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
ఆక్రమణకు గురైన ఎస్సీల భూమిని కాపాడాలని చీకటిపల్లి అంజమ్మ, చీకటిపల్లి లక్ష్మీదేవిలు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రగుంటపల్లి పంచాయతీ సర్వే నెం 562/2.లో 50సెంట్లు, 562/3లో 20సెంట్లు భూమిని అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ కులానికి చెందిన బడా బాబులు తమ భూమిని ఆక్రమించారని తమ భూమిని అక్రమణదారుల నుంచి కాపాడి తమను ఆదుకోవాలని కోరారు. పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన తమకు న్యాయం జరగలేదని కలెక్టర్‌కి మోరపెట్టుకొన్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ అక్కడే ఉన్న రెవిన్యూ సిబ్బందిని విచారించి అక్రమణకు గురైన ఎస్సీల భూమి రికార్డులు పరిశీలించి వారికి న్యాయం చేయాలని దురాక్రమణకు పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రోడ్లపైన మన జాగ్రత్తే మన భద్రత



**యర్రగుంట్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
యర్రగుంట్ల స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు గురువారం విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సదర కార్యక్రమంలో వాహనాల డ్రైవర్లు, రోడ్డుపై నడుస్తూ వెళ్ళే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని డి.ఎస్.పి భవానీ, యర్రగుంట్ల సీఐ నరేష్‌బాబు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ కార్యాలయం తనికీ



**చిన్నమండెం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని వ్యవసాయ శాక కార్యాలయాన్ని గురువారం జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ అకస్మిక తనికీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ లో రైతులకు 11 అంకెలతో కూడిన ప్రత్యేక కార్డును జారీ చేస్తున్నారు. ఇది రైతుకు గుర్తింపు కార్డు గా ఉపయోగ పడుతుందని తెలియజేసారు. రైతుల వివరాలు ఆన్లైన్ నమోదు గురించి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి మరింత చేరువ చేయడానికి ఆధార్ తరహా ప్రత్యేక కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలియజేసారు.ఇది వ్యవసాయ శాఖ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ (భారత ప్రభుత్వం) సమన్వయతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న ఒక మంచి కార్యక్రమం అని చెప్పారు. ఆధార్ కార్డు తరహా లో ప్రతి రైతుకు ఒక యూనిక్ కోడ్ కేటాయించేందుకు చర్యలు ప్రారంభించారని తెలిపారు. మన రాష్ట్రంలో ఈ పోర్టల్ జనవరి 26 వ తేది నుంచి అందుబాటులోకి వచ్చిందన్నారు. విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు రైతు ఆధార్‌నెంబర్, పట్టాదారు పాసుబుక్, మొబైల్ నెంబర్ తీసుకొని గ్రామంలోని రైతు సేవా సిబ్బందిని కలిసి నమోదు చేయించు కోవాలని ఆయన చూచించారు. ఈ నెలాకారులోపు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి రమేష్, మండల వ్యసాయ అధికారి గీత, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**సంబేపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
మార్చిలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని రాయచోటి ఉప విద్యాశాఖ అధికారి శివప్రకాష్‌రెడ్డి సూచించారు. గురువారం సంబేపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. సిలబస్ పూర్తయిందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పదవ తరగతి పునాది వంటిదన్నారు. లక్ష్య సాధన కోసం పట్టుదల, అంకితభావంతో బాగా చదవాలన్నారు. పరీక్షలలో చూచి రాతలు ఉండవని, అత్యంత పగడ్బందీగా పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంగ్రహణాత్మక పరీక్షలలో వచ్చిన మార్కులు ఆధారంగా పదవ తరగతి విద్యార్థులను ఏ,బి,సి, డి గ్రూపులుగా విభజించాలన్నారు. డి గ్రూపులోని విద్యార్థులు కూడా ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక ప్రణాళిక అనుసరించాలన్నారు. సబ్జెక్టు వారీగా ముఖ్యమైన మూడు మాదిరి ప్రశ్నాపత్రాలను రూపొందించాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ఎస్సీఈఆర్టీ రూపొందించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బీసీ హాస్టల్ ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ

**గాలివీడు, ఫిబ్రవరి 13(ప్రభాతవార్త):**
మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో బియ్యం దారి మళ్లిస్తున్నారంటూ విద్యార్థి సంఘ నాయకులు చేసిన ఆరోపణల పై పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదికలు జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్లు అన్నమయ్య జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సురేష్‌కుమార్ తెలిపారు. గురువారం తహసీల్దార్ భాగ్యలతతో కలిసి ఆయన బీసీ బాలుర వసతిగృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ సిబ్బంది రెండు బస్తాల బియ్యం విక్రయిస్తున్నారంటూ ఆరోపిస్తూ విద్యార్థి సంఘం నాయకులు లవకుమార్ తమకు చరవాణిలో ఫిర్యాదు చేశారన్నారు. దీంతో బీసీ హాస్టల్‌ను సందర్శించగా రెండు బస్తాలు రేషన్ బియ్యం అదనంగా ఉండటం గుర్తించామన్నారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపిన అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లవకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు రాత్రి భోజనానికి 44 మంది ఉన్నట్లుగా రికార్డుల్లో ఉంటే ఉదయం అల్పాహారానికి 25 మంది విద్యార్థులు మాత్రమే ఉండటం పలు అనుమానాలకు తావిస్తోందని, సిబ్బంది మీద వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా స్టూడెంట్స్ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



